## జామి మహాలక్ష్మి కుటుంబాన్ని పరామర్శించిన ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ



ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

ఏలేశ్వరం మండలం పెద్దనాపల్లి గ్రామంలో ఉన్న అవంతి కంపెనీలో పని చేస్తూ, ఆకస్మిక మరణం చెందిన ప్రత్తిపాడు మండలం ఏలూరు గ్రామానికి చెందిన జామి మహాలక్ష్మి కుటుంబ సభ్యులనుగురువారం ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ పరామర్శించారు. ఏలూరులో బాధిత కుటుంబ సభ్యులను, మృతురాలి పిల్లలను కలిసి ఎమ్మెల్యే ప్రగాఢ సానుభూతి తెలిపారు. పిల్లల చదువుకి కంపెనీ వారు ఆర్థిక సహాయం అందించడమే కాకుండా, మృతురాలి భర్తకి ఉద్యోగం కూడా ఇస్తానని కంపెనీ హామీ ఇచ్చింది.మృతురాల కుటుంబానికి న్యాయం చేసిన ఎమ్మెల్యే సత్య ప్రభను స్థానిక ఎన్డీఏ కూటమి సభ్యులు మరి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పిల్లల చదువు కోసం అవంతి కంపెనీ వారిచ్చే నెలవారి ఆర్థిక సహాయమును వారి చదువులకే వినియోగించాలని కుటుంబ సభ్యులను కోరారు. అవంతి కంపెనీ వారిచ్చిన 10 లక్షల రూపాయల ఆర్థిక సహాయం చెక్కులను మహాలక్ష్మి పిల్లలకు ఎమ్మెల్యే అందజేశారు కార్యక్రమంలో ఎన్డీఏ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు .

## ఏలేశ్వరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సంక్రాంతి సంబరాలు చేసుకున్న విద్యార్థిని విద్యార్థులు.



ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

ఏలేశ్వరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సంక్రాంతి సంబరాలను గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎన్.లక్ష్మీ తులసి మాట్లాడుతూ భవిష్యత్ తరాలకు మన భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను తెలియజేయడం మన బాధ్యత అన్నారు.దీనిలో భాగంగానే సంక్రాంతి సంబరాలు జరుపుకునే విధానాన్ని విద్యార్థులకు అవగాహన కల్పించేలా పాఠశాలను సంక్రాంతి సంబరాలు నిర్వహించమన్నారు.అనంతరం ఎస్ఎంసి చైర్మన్ కర్రోతు గాంధీ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ కలిగి ఉండాలని,సంక్రాంతి పండుగలను ఆనందంగా జరుపుకోవాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి వైస్ చైర్మన్ కె.సూర్య కుమారి,ఉపాధ్యాయులు వెన్నా శ్రీనివాసరావు,ఎం.లోవ ప్రసాద్,ఎం. చిన్నబాబు,ఎ.సూరన్న దొర,ఎస్ఎంసి సభ్యులు,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రతీ పాఠశాల లో విద్యార్థులకు కావలసిన అవసరాలను తెలుసుకోవాలి :సర్పంచ్ భార్గవి



ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం.

ఏలేశ్వరం మండలంలోని తూర్పు లక్ష్మీపురం గ్రామంలో గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళిక 2025 26 ఆర్థిక సంవత్సరమునకు ప్రణాళిక తయారీలో భాగంగా బాలల సభను గ్రామ సర్పంచ్ వీరం రెడ్డి సత్య రాణి నాగ భార్గవి అధ్యక్షత గురువారం నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ భార్గవి మాట్లాడుతూ విద్యార్థులకు కావలసిన అవసరాలను తెలుసుకోవడం,కిశోర వికాసం, బాలల హక్కులు,బాల్యవివాహాల నిషేధ చట్టం, ఫోక్స్ చట్టం గురించీ విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ బాలల సభ కార్యక్రమంలో ఎంపీటీసీ ఇసనగిరి శివప్రసాద్,ఐసిడిఎస్ సూపర్వైజర్, స్కూల్ చైర్మన్,అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు,పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు

## ప్రభుత్వ పాఠశాలలో సంక్రాంతి సంబరాలు



ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

ఏలేశ్వరం ప్రభుత్వోన్నత పాఠశాలలో గురువారం సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా భోగిమంట, హరిదాసులు, గంగిరెద్దులు గొబ్బెమ్మలు విద్యార్థులను అలరించాయి. పాఠశాల హెచ్ ఎం ఎన్.లక్ష్మీ తులసి మాట్లాడుతూ భవిష్యత్ తరాలకు మన సంస్కృతి, సంప్రదాయాలను తెలియజేయడం మన బాధ్యత అన్నారు.దీనిలో భాగంగానే సంక్రాంతి జరుపుకునే విధానాన్ని విద్యార్థులకు అవగాహన కల్పించేలా సంక్రాంతి సంబరాలు నిర్వహించ మన్నారు. అనంతరం ఎస్ఎంసి చైర్మన్ కర్రోతు గాంధీ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ కలిగి ఉండాలని,సంక్రాంతి పండుగలను ఆనందంగా జరుపుకోవాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి వైస్ చైర్మన్ కె.సూర్య కుమారి,ఉపాధ్యాయులు వెన్నా శ్రీనివాసరావు, ఎం.లోవ ప్రసాద్,ఎం. చిన్నబాబు,ఎ.సూరన్న దొర,ఎస్ఎంసి సభ్యులు,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కానిస్టేబుల్ అభ్యర్థులకు దేహదారుఢ్య పరీక్షలు

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ


9వ రోజు కానిస్టేబుల్ దేహదారుఢ్య పరీక్షకు హాజరైన 363 మంది అభ్యర్థులు.తదుపరి పరీక్షకు అర్హత సాధించిన 272 మంది అభ్యర్థులు పోలీసు నియామక పక్రియలో భాగంగా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాకు సంబంధించి కానిస్టేబుల్ ఉద్యోగాల ప్రాథమిక రాత పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులకు, ఈ రోజు కాకినాడ జిల్లా పోలీసు పరేడ్ మైదానంలో దేహదారుఢ్య పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ దేహదారుఢ్య సామర్థ్య పరీక్షలను కాకినాడ జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్, ఇతర పోలీస్ అధికారులు పర్యవేక్షించారు.





## శరవేగంగా దుకాణాలకు స్మార్ట్ మీటర్లు.... త్వరలో గృహాలకు

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



ఎపిఇపిడిసిఎల్ ఆధ్వర్యాన ఆదానీ కాంట్రాక్ట్ కంపెనీ 40 మంది బృందాలతో శరవేగంగా కాకినాడ జిల్లాలో స్మార్ట్ మీటర్ల బిగింపు ప్రక్రియను పూర్తి చేస్తున్నారు. ఎటువంటి ఫీజులు వసూలు చేయకుండా ఇంటి ఓనర్ అద్దె దారుడు సంతకాలు ఫోన్ నంబర్లు తీసుకుని అమర్చుతున్నారు. స్మార్ట్ మీటర్లు బిగించిన తరువాత కరెంటు బిల్లులు పేపర్ వినియోగం లేకుండా సెల్ ఫోన్ కి మెసేజ్ గా పంపుతారు. స్మార్ట్ మీటర్లు బిగించిన తరువాత దుకాణ దారుల కరెంటు బిల్లులు యధావిధిగా చెల్లించే వెసులుబాటు ఇస్తున్నారు. మొదటి దశలో ప్రభుత్వ కార్యా లయాలకు రెండవ దశలో కమర్షియల్ దుకాణాలకు మూడవ దశలో గృహాలకు స్మార్ట్ మీటర్లు అమర్చే ప్రక్రియ జరుగుతోంది. ఈ సంద ర్భంగా పౌర సంక్షేమ సంఘం కన్వీనర్ సామాజికవేత్త దూసర్లపూడి రమణరాజు మాట్లాడుతూ ట్రూ అప్ చార్జీల తరహాలో స్మార్ట్ మీటర్ల ఖర్చును విద్యుత్ వినియోగదా రుని నుండి వసూలు చేసే ప్రక్రియ భవిష్యత్తు లో చేపట్టరన్న నమ్మకం లేదన్నారు. ప్రతిస్మార్ట్ మీటర్ నిర్వహణ ఆరువేల ఖర్చవుతున్న ప్పటికీ ప్రస్తుతం వినియోగ దారుల నుండి ఎటువంటి వ్యతిరేకత రాకుండా ఉండేందుకు పాత మీటర్ల స్థానంలో స్మార్ట్ బిగింపు జరుగు తున్న దన్నారు. గృహాలకు స్మార్ట్ మీటర్ ఏర్పాటు వలన సాధారణ మధ్య తరగతి ఇబ్బంది పడే పరిస్థితి వుంటుందన్నా రు. సెల్ ఫోన్ లో పోస్ట్ పెయిడ్ రూపాయి వున్నా ఇన్ కమింగ్ వుంటుందని స్మార్ట్ మీటర్ లో ఏడాది వాడకం యూనిట్ల అంచనా ప్రకారం ముందుగా డబ్బు జమ చేస్తేనే కరెంటు సరఫరా వుంటుందన్నారు. ప్రస్తుతం సామాన్య మధ్య తరగతి వినియోగదారుల వద్ద సమయానికి డబ్బు లేకుంటే ఏభై వంద రూపాయల పెనాల్టీతో పది ఇరవై రోజుల గడువులో నెలబిల్లు చెల్లించుకునే అవకాశం వుందన్నారు. స్మార్ట్ బిగించిన తరువాత ఆ అవకాశం ఉండదన్నా రు. ప్రభుత్వ ఉద్యోగు లు లేకుండా మానవ వనరుల వినియోగాన్ని తగ్గించడానికి చేస్తున్న సంపూర్ణ వ్యాపార ప్రక్రియగా మార్చుతున్న స్మార్ట్ స్కాం గా వుంద న్నారు. గృహాలకు స్మార్ట్ మీటర్ల ఏర్పాటుపై ప్రభుత్వం విద్యుత్ వినియోగదారుల సమావేశాల ఏర్పాటు చేసి అభిప్రాయాలు తీసుకోవాలన్నారు

## మాధురి విద్యాసంస్థల నందు అంగరంగ వైభవంగా సంక్రాంతి వేడుకలు



ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లాపిఠాపురం నియోజక వర్గం గొల్లప్రోలు పట్టణం నందు మాధురి విద్యాలయ నందు సంక్రాంతి సంబరాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో స్కూల్ విద్యార్థిని విద్యార్థులు సాంప్రదాయ దుస్తుల్లో అలంకరించుకొని ఆహ్లాదకరంగా సంక్రాంతి పండుగను ముందే జరుపుకున్నారు.ఈ సందర్భంగా మాధురి విద్యాసంస్థల డైరెక్టర్ కదారి తమ్మయి నాయుడు మాట్లాడుతూ స్కూలు వాతావరణం అంటే చదువు ఒకటే కాదని ఆటపాటల్లో ఆహ్లాదంగా పేలాడుతూ ఉండడమని సంక్రాంతి పండగను ముందుగానే మా స్కూల్లో నిర్వహిస్తున్నామని , వేశధారణలో ఆటపాటలు , నృత్యాలు, గేయాలు నాటికలతో ఎంతో సంతోషంగా జరుపుకోవడం జరిగిందని, గొల్లప్రోలు పోలీస్ స్టేషన్ ఎస్సైరామకృష్ణ మాట్లాడుతూ పిఠాపురం నియోజకవర్గ ప్రజానీకానికి విద్యార్థిని విద్యార్థులకి వారి వారి తల్లిదండ్రులకి సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుతున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో స్కూల్ సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు అధిక సంఖ్యలో ప్రజలు పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.



## పిఠాపురంలో హిందూ ఉపాధ్యాయ సమితి రాష్ట్ర మహాసభ

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం

కాకినాడ జిల్లాపిఠాపురం నియోజకవర్గం ప్రస్తుత సవాళ్లు ఎదురవుతున్న పరిస్థితుల్లో హైందవ ఉపాధ్యాయులని జాగృతి చేయడం కోసం హిందూ ఉపాధ్యాయ సమితి రాష్ట్ర మహాసభ పిఠాపురంలో అగ్రహారం నందుఅనఘా దత్తక్షేత్ర ఆడిటోరియం నందు జనవరి 11వ తేదీన ఘనంగా నిర్వహించబడుచున్నది.ఈ సభలో రాష్ట్ర జాతీయ అధ్యక్ష కార్యదర్శులు జిల్లా సంఘ బాధ్యులు ఎన్నిక జరుగుతుంది.కాబట్టి హైందవ ఉపాధ్యాయులందరూ కూడా రాష్ట్రవ్యాప్తంగా తరలివచ్చి సభని జయప్రదం చేయవలసిందిగా కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహకారి దర్శి,ఆహ్వాన కమిటీ మెంబర్ హిందూ ఉపాధ్యాయ సమితి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దేరా రాజబాబు,కోనసీమ జిల్లా అధ్యక్షులు అంజిబాబు, మాస్టారు రాజమండ్రి కార్యదర్శి సత్యనారాయణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ సంస్కృత సాంప్రదాయ క్రీడా విజేతలకు బహుతలు అందజేసిన ఎమ్మెల్యే సత్యప్రభ

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



స్థానిక గవర్నమెంట్ జూనియర్ కళాశాల ప్రాంగణంలో ప్రత్తిపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ బి.సూర్య అప్పారావు ఆధ్వర్యంలోఎస్ఐ ఎన్.రామలింగేశ్వరరావు నేతృత్వంలో భారతీయ సంస్కృతిక సాంప్రదాయ క్రీడ పోటీలలు రెండోవ రోజు నిర్వహించారు.ఆహ్లాదకర వాతావరణంలో సంప్రదాయం బద్దంగా జరిగిన వాలీబాల్ పోటీల విజేతల బహుమతి ప్రదానానికి స్థానిక ఎమ్మెల్యే సత్యప్రభ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ప్రథమ, ద్వితీయ,తృతీయ శ్రేణిలకు నగదు బహుమతులతోపాటు మెమెంటోలు అందజేశారు.పోటీల్లో ప్రథమ విజేతగా ఏలేశ్వరం టీమ్ కు 10 వేలు రూపాయలు,ద్వితీయ బహుమతి వాసు టీమ్ కు 7 వేల రూపాయలు, తృతీయ బహుమతి హాస్టల్ బాయ్స్ టీమ్ కు 5 వేల రూపాయలతో పాటు మెమెంటోలు ఎమ్మెల్యే సత్యప్రభ సర్కిల్ ఇన్స్పెక్టర్ బి.సూర్యఅప్పారావు,సబ్ ఇన్స్పెక్టర్ రామలింగేశ్వరావు చేతుల మీదుగా విజేతలకు అందజేశారు.క్రీడాపోటీలను సజావుగా నిర్వహించిన పిఈటి లకు టీ షర్టు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తమకున్న బిజీ షెడ్యూల్తో పాటు క్రీడలపై దృష్టి సారించి నియోజకవర్గ వ్యాప్తంగా సాంప్రదాయ క్రీడలు చేపట్టిన పోలీస్ యంత్రాంగాని అభినందించారు. సిఐ,ఎస్ ఐలు మాట్లాడుతూ క్రీడలువలన మానసిక ఉల్లాసంతో పాటు శరీర దృఢత్వానికి ఎంతో దోహదపడతాయని తెలిపారు. సంక్రాంతి సందర్భంగా గ్రామాల్లో ప్రజలు కుటుంబ సభ్యులతో గడుపుతూసంక్రాంతి పండుగ జరుపుకోవాలని అన్నారు.ముఖ్యంగా యువత పేకాట,గుండాట, కోడిపందాలు,వంటి జూదాల జోలికి వెళ్ళకుండా ఉండాలని తెలిపారు.అటువంటి అసాంఘిక కార్యక్రమాలకు ఎవరు పాల్పడిన కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.సంక్రాంతి సందర్భంగా నిర్వహించిన సాంప్రదాయ క్రీడా పోటీలకు సహకరించిన ప్రతి ఒక్కరికి పోలీస్ శాఖ తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నామని ఎస్సై రామలింగేశ్వరరావు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు ఎస్ఐ లక్ష్మీకాంతం,ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి, నాయకులు బొద్దిరెడ్డి గోపి,మూది నారాయణస్వామి,జ్యోతుల పెదబాబు, ఎండగుడి నాగబాబు, పెంద్ర శ్రీను,బస్సా ప్రసాద్,పలివెల వెంకటేశ్వరావు,పలివెల శ్రీను, పెంటకోట శ్రీధర్,నూకతాటి ఈశ్వరరావు,జోన్నాడ వీరబాబు, కర్రోతు గాంధీ,పోలీస్ శాఖ సిబ్బంది తదితరులు హాజరయ్యారు.

## ప్రగతి ఇంజనీరింగ్ కళాశాలలో "స్ట్రైడ్స్ 2025" నిర్వహణ.

ప్రజాభూమి గండేపల్లి.



వేగంగా అభివృద్ధి చెందుతున్న నూతన టెక్నాలజీని విద్యార్థిని విద్యార్థులు నేర్చుకుంటూ సాంకేతిక నైపుణ్యాన్ని ప్రదర్శించడానికి ఇటువంటి సాంకేతిక సదస్సులు ఎంతగానో ఉపయోగపడతాయని ప్రగతి కళాశాల చైర్మన్ డా.పరుచూరి కృష్ణారావు తెలిపారు రెండు రోజులుగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమా నికి జేఎన్టీయూకే ప్రొఫెసర్ డా,కే .వెంకట్ రెడ్డి, డాక్టర్ ఓ శ్రీనివాసరావు, ఫ్యాక్టరీ ఎస్ సురేఖ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేశారన్నారు.వివిధ ఇంజనీరింగ్ కళాశాలలకు చెందిన విద్యార్థులు తమ విద్యార్థులతో కలిసి పాల్గొని నూతన నైపుణ్యాలను ప్రదర్శించడం ఎంతో ఆనందంగా ఉందని కళాశాల ప్రిన్సిపాల్ జి.నరేష్ అన్నారు .ఈ సందర్భంగా ముఖ్య అతిధులు మాట్లాడుతూ, విద్యార్థినీ, విద్యార్థుల యొక్క ప్రతిభను వెలికి తీయడానికి ఉపయోగపడతాయని వీటి ద్వారా విద్యార్థినీ, విద్యార్థుల యొక్క సృజనాత్మకత పెరుగుతందని తెలిపారు. నూతన ప్రాజెక్టులు, పేపర్ ప్రెజంటేషన్లు, పోస్టర్ ప్రజెంటేషన్లు మరియు టెక్నికల్ క్విజ్ల వంటి కార్యక్రమాలలో తాము కూడా పాల్గొని వాటిలో ఉత్తమమైన వాటిని ఎంపిక చేసి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులుగా నగదు బహుమతి అందజేసారు. తాము నిర్వహిస్తున్న వివిధ కార్యకలాపాలకు విస్తృత సంఖ్యలో సుమారు 7,000 కు పైగా ప్రగతి ఇంజనీరింగ్ కళాశాల మరియు దేశ నలుమూలలకు చెందిన వివిధ కళాశాలకు చెందిన అభ్యర్థుల నుండి వివిధ పోటీ అంశాలలో రిజిష్టర్ అయ్యారని తెలిపారు .ఈ కార్యక్రమంలో డైరక్టర్ మేనేజ్మెంట్ శ్రీ ఎం.వి. హరనాథబాబు, వైస్ ప్రెసిడెంట్ ఎమ్. సతీష్, డైరక్టర్-అకడమిక్స్ డా. కె. సత్యనారాయణ, ప్రిన్సిపాల్ డా.జి.నరేష్, డ్రైడ్స్ 2025 కన్వీనర్ డా.ఎ. రాధాకృష్ణ, డీన్-ఆర్. %డ% డి. డా .పి. మాచిరాజు, డీన్-కెరీర్ డెవలప్మెంట్ సెల్ డా,ఎం. రాధికామణి, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డా,వై. జయబాబు, వివిధ విభాగాధిపతులు, సీనియర్ అధ్యాపకులు, మరియు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు

## -ఏపీ డిజిటల్ మీడియా అసోసియేషన్ -నూతన కార్యవర్గ సమావేశం

### -భవిష్యత్తులో డిజిటల్ మీడియా కేలక పాత్ర వహిస్తుంది.

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం ఏపీ డిజిటల్ మీడియా యూనియన్ నూతన కార్యవర్గ సమావేశంలో పాల్గొన్న పలువురు డిజిటల్ మీడియా చానల్స్ సీఈఓ లు

భవిష్యత్తులో సమాజంలో డిజిటల్ మీడియా కీలక పాత్ర వహిస్తుందని డిజిటల్ మీడియా యూనియన్ ప్రతినిధులు ఎండి అధికారి,వల్లూరి నానాజీ, మాగాపు గణపతి తదితరులు అన్నారు. మంగళవారం కాకినాడ జిల్లా ప్రత్తిపాడు సిపిఐ ఎంఎల్ కార్యాలయంలో ఏపీ డిజిటల్ మీడియా అసోసియేషన్ నూతన కార్యవర్గ సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మీడియా ప్రతినిధులు.

వేగ న్యూస్ డిజిటల్ అధినేత శ్యాంప్రసాద్ మాట్లాడుతూ డిజిటల్ మీడియా ప్రతినిధులందరు సంఘటితంగా ఉంటే భవిష్యత్తులో మనమే సమాజంలో ప్రత్యేక పాత్ర పోషించవచ్చు న్నారు.డిజిటల్ మీడియా ప్రతిరోజు అందర్నీ ఏకతాటిపైకి తీసుకువచ్చిన సిహెచ్ రాంబాబును ఈ సందర్భంగా అభినందించారు.ఈ సందర్భంగా వై ఎన్ సి మీడియా అధినేత అధినేత మాగాపు గణపతి,గౌరవ అధ్యక్షులుగాను, అధికార్ న్యూస్ అధినేత,ఎండి అధికారి,అధ్యక్షులుగాను, ఉపాధ్యక్షులుగా ఎన్ టైమ్స్ అధినేత వల్లూరి నానాజీ,అభి న్యూస్ అధినేత సిహెచ్ రమ్య, కార్యదర్శిగా సి ఆర్ బి న్యూస్ అధినేత సిహెచ్ రాంబాబు, సహాయ కార్యదర్శిగా వేగ న్యూస్ అధినేత జి శ్యాంప్రసాద్,కోశాధికారిగా నవ్యాంధ్ర మాన్యూస్ అధినేత యు అప్పారావు, సహాయ కోశాధికారిగా నవతా టీవీ అధినేత జి అపురూప్, పలువురు మీడియా ప్రతినిధులు కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.



